# దివ్యాంగులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి





టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి.

**సంగారెడ్డి ప్రతినిధి ,తెలుగు జ్యోతి న్యూస్ మే 18** ఆత్మస్థైర్యంతో పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన ఎంతోమంది దివ్యాంగులు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని టీజీఐఐసి చైర్పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని సంజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ సమగ్ర శిక్ష ఏ ఎల్ ఎం ఐ సి ఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వినికిడి పరికరాలను వీల్ చైర్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నిర్మలా జగ్గారెడ్డి సూచించారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రోత్సాహం అందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ టి పి సి సి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ ,కౌన్సిలర్లు సంగీత ,మహేష్, యశోద, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గొల్ల కృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మృతి.




**సంగారెడ్డి ప్రతినిధి తెలుగు జ్యోతి న్యూస్ 18 మే.** సంగారెడ్డి జిల్లా, సదాశిపేట పట్టణ బి ఆర్ ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు ,పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అనారోగ్య కారణంగా హైదరాబాద్లోని స్టార్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ హార్ట్ ఎటాక్ రావడంతో తుది శ్వాస విచారు అని వారి కుటుంబ సభ్యులు తెలియ జేశారు. కొత్తగొల్ల అనురాధ సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా పని చేశారు. కొత్త గొల్ల అనురాధ సదాశివపేట మున్సిపల్ మాజీ చైర్మన్, మరియు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సదాశిపేట పట్టణ ప్రజలు ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరినారు.

## మైసమ్మ తల్లి జాతరకు సర్పంచ్ సతీష్ కు ఆహ్వానం.



**సంగారెడ్డి ప్రతినిధి తెలుగు జ్యోతి న్యూస్ 18 మే.** కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామ సర్పంచ్ సత్యనారాయణకు సంగారెడ్డి జిల్లా, కోహిర్ మండల్ దిగ్వాల్ గ్రామంలో జరగబోయే శ్రీ మైసమ్మ తల్లి జాతరకు ఆలయ కమిటీ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు జనహృదయనేత ప్రజల మనిషి తెర్పోల్ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ ని మర్యాదపూర్వం కలిసి జాతరకు ఆహ్వానించడం జరిగింది.

# కంది వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్








కొండాపూర్ మండలం పిఎసిఎస్ గోడౌన్ విజిట్ చేసిన జిల్లా కలెక్టర్.

**సంగారెడ్డి ప్రతినిధి తెలుగు జ్యోతి న్యూస్ మే, 18 ,2026.** సంగారెడ్డి జిల్లా, కంది వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు ఎదురవుతున్న సమస్యల్ని ప్రత్యక్షంగా రైతులతో మాట్లాడి తెలుసుకున్న కలెక్టర్. రైతులకు మంచినీళ్లు ఓఆర్ఎస్ పాకెట్లు అందజేసిన కలెక్టర్. వారితోపాటు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కొండాపూర్ పిఎసిఎస్ గోడౌన్ విజిట్ చేసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా సూపరిండెంట్ ఆ పోలీస్ పరితోష్ పంకజ్, కొండాపూర్ తాసిల్దార్ బి అశోక్, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.గోడౌన్ ఉన్న పరిస్థితుల్ని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సంచులు, మంచినీళ్లు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కొండాపూర్ పిఎసిఎస్ గోడౌన్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి అక్కడ లారీలు ట్రాన్స్పోర్ట్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో అప్పటికప్పుడు ఆర్టీవో తో కలెక్టర్ మాట్లాడి మూడు లారీలను ఏర్పాటు చేయించడం జరిగింది. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఏర్పాటు చూడాలని అధికారులకు కలెక్టర్ తెలియజేశారు.

## ఎస్ ఐ హెచ్ ఎం కు పూర్వవైభవం తీసుకువస్తాం

మంత్రి జూపల్లి కృష్ణారావు.



**సంగారెడ్డి ప్రతినిధి తెలుగు జ్యోతి న్యూస్ మే 18.** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎస్ ఐ హెచ్ ఎం సంస్థకు కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. జహీరాబాద్ లో ఘనంగా పర్యాటక వారోత్సవాలు బేకరీ కోర్సులు గతంలో బి బి ఏ ఎంబీఏ అడ్మిషన్లు ప్రారంభం పేద విద్యార్థులకు స్టయిఫండ్ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఎస్ ఐ హెచ్ ఎం కు పూర్వైభవం తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, చంద్రశేఖర్ మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యం నిండు ప్రాణం బలి

దుండిగల్ ఇటుక బట్టీల్లో విషాద ఘటన

కుటుంబ పోషకుడిని కోల్పోయిన ఏడుగురు పిల్లలు



**తెలుగు జ్యోతి న్యూస్ దుండిగల్: మే 18** దుండిగల్ క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన దుండిగల్ డబుల్ బెడ్రూమ్ ప్రాంతంలోని ఇటుక బట్టీల్లో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన వాగ్మోడి గుణాజీ (51) కుటుంబ సభ్యులతో కలిసి బహదూర్‌పల్లిలో నివాసముంటూ, దుండిగల్ తాండాకు చెందిన కొర్రె నగేష్ నిర్వహిస్తున్న ఇటుక బట్టీల్లో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు, నలుగురు కుమారులు ఉన్నారు. రోజువారీ పనులు ముగించుకుని గుణాజీ ఇటుక బట్టీల మధ్యలో నిద్రిస్తున్న సమయంలో సోమవారం ఉదయం సుమారు 7 గంటలకు క్రేన్ సాయంతో ఇటుకలు తరలిస్తున్న డ్రైవర్ అతడిని గుర్తించకుండా వాహనాన్ని నడపడంతో ప్రమాదం జరిగింది. క్రేన్ అతనిపైకి ఎక్కిపోవడంతో గుణాజీ తొడ కండరాలు పూర్తిగా దెబ్బతిని అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. గుణాజీ అక్కడే నిద్రిస్తాడనే విషయం తెలిసినా డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రమాదం అనంతరం డ్రైవర్ అక్కడి నుంచి పరారవ్వడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. జీవనోపాధి కోసం మహారాష్ట్ర నుంచి వచ్చి కష్టపడి కుటుంబాన్ని పోషిస్తున్న గుణాజీ మృతితో భార్యతో పాటు ఏడుగురు పిల్లలు ఆధారంలేని పరిస్థితిలోకి వెళ్లిపోయారు. దాదాపు రెండు దశాబ్దాలుగా నమ్మకంగా పనిచేస్తున్న కార్మికుడి కుటుంబాన్ని యజమాని ఆదుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగగా పోలీసులు వారిని సముదాయించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి. సతీష్ వెల్లడించారు.

# శ్రీ దంపనబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



జంట నగరాల శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**హైదరాబాద్, మే 18 ( తెలుగు జ్యోతి న్యూస్):** జంట నగరాల శెట్టిబలిజ సంఘం (ఖీజూా) అధ్యక్షుడు మరియు 277వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ దంపనబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ, అవసరమైన వారికి సహాయం, సంఘ ఐక్యతకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీ దంపనబోయిన శ్రీనివాస్ సామాజిక సేవలో ఎప్పుడూ ముందుంటారని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో మరింత సేవా కార్యక్రమాలు చేపడతానని, 277వ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం మరియు పచ్చదనం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కుడుపుడి సత్తిబాబు (ఏపీ రాష్ట్ర శెట్టిబలిజ మరియు గీత కార్పొరేషన్ చైర్మన్), చెల్లుబోయిన ప్రసాద్ (ప్రధాన కార్యదర్శి), పితాని శ్రీనివాస్ (కార్యనిర్వహణ కార్యదర్శి), యాండ్ర లోకేశ్వరరావు (కల్చరల్ సెక్రటరీ), కుడుపుడి శ్రీనివాసరావు (ఎగ్జిక్యూటివ్ సభ్యుడు), పెచ్చిటి దేవేంద్రరావు, చింతపల్లి విడిదిసాద్ (ట్రెజరర్), వాసంశెట్టి శ్రీనివాస్ (సహ కార్యదర్శి), గుత్తుల మూర్తి, దొమ్మేటి శ్రీనివాస్, దొంగ శ్రీనివాస్, గుబ్బల వెంకటరమణ, వేండ్ర చలపతిరావు, గూడూరి త్రినాథ్, మురళీకృష్ణ, మల్లుల శ్రీనివాస్, చిట్టూరి సుబ్రహ్మణ్యం, విద్యాసాగర్, కడలి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# హైదరాబాద్‌కు నీరు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ప్రజల దాహార్తిని తీర్చడంలో చిత్తశుద్ధి లేదు: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**జలమండలి కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా**

**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్:మే 18** హైదరాబాద్ నగర ప్రజల త్రాగునీటి సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. 127వ డివిజన్ రంగారెడ్డి నగర్ పరిధిలోని ఆదర్శ్ నగర్ జలమండలి కార్యాలయం ఎదుట సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలు, బస్తీలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల వాసులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, అనుభవ రాహిత్యం కారణంగా హైదరాబాద్ ప్రజలు తీవ్ర త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో 24 గంటల త్రాగునీటి సరఫరా అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వేల కోట్ల రూపాయల వ్యయంతో పైప్‌లైన్‌లు ఏర్పాటు చేసి నగరానికి సమృద్ధిగా త్రాగునీరు అందించామని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనా వైఫల్యాలతో రాష్ట్రాన్ని మళ్లీ కరువు పరిస్థితుల వైపు నెడుతోందని విమర్శించారు. నగరంలోని కాలనీలు, బస్తీల్లో పాత మురుగునీటి వ్యవస్థ కారణంగా డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధిలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి ఔటర్ రింగ్ రోడ్ వెలుపల గ్రామాలను కలిపినా, ఆయా ప్రాంతాలకు అవసరమైన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. ఆర్డబ్ల్యూఎస్, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఇంటింటికి త్రాగునీరు అందించి ట్యాంకర్ల అవసరాన్ని తగ్గించామని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మళ్లీ ప్రజలు నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇళ్లలో వాటర్ ప్రెజర్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజలతో పాటు కుత్బుల్లాపూర్ ప్రజల నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, సమస్యలు పరిష్కరించకపోతే జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి 24 గంటల త్రాగునీటి సరఫరా అందించాలని కోరారు.




# ఆర్మీ భూమికి రక్షణ కరువు ఆకుల సతీష్

**నకిలీ పత్రాలతో కోట్ల విలువైన భూముల ఆక్రమణ**

**ఎమ్మెల్యే అనుచరుల ప్రమేయంపై అనుమానాలు**

**జిల్లా కలెక్టర్‌కు అకుల సతీష్ బృందం ఫిర్యాదు**

**తెలుగు జ్యోతి న్యూస్ కొంపల్లి : మే 18** మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం కొంపల్లి గ్రామ పరిధిలోని ఆర్మీ ప్రభుత్వ భూములపై భారీ స్థాయిలో అక్రమ ఆక్రమణలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్వే నెంబర్ 100లో ఉన్న విలువైన ఆర్మీ భూములను నకిలీ పత్రాలు, తప్పుడు రికార్డుల ఆధారంగా ఆక్రమించి అక్రమ వెంచర్లుగా అభివృద్ధి చేస్తున్నారంటూ సామాజిక కార్యకర్త అకుల సతీష్ మరియు ఆయన బృందం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల ప్రకారం సుమారు 776 ఎకరాల ఆర్మీ భూమిలో దాదాపు 3.6 ఎకరాలను కొంతమంది వ్యక్తులు అక్రమంగా స్వాధీనం చేసుకుని కాంపౌండ్ వాల్స్, అంతర్గత రోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మారుస్తున్నట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖల కొంతమంది అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని, ప్రస్తుతం బయటపడుతున్న వివరాల ప్రకారం కొంతమంది ఎమ్మెల్యే అనుచరుల ప్రమేయం కూడా ఈ భూ స్కామ్‌లో ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని అకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్ తెలిపారు. ఒక ఎమ్మెల్యే సహకారం లేకుండా ఇంత భారీ స్థాయిలో ఆర్మీ భూముల ఆక్రమణ జరగడం సాధ్యం కాదని వారు వ్యాఖ్యానించారు. ఆర్మీ, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, సర్వే శాఖలతో కలిసి వెంటనే జాయింట్ సర్వే నిర్వహించాలని, ఆక్రమణలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి భూమిని తిరిగి ఆర్మీ శాఖకు అప్పగించాలని కోరారు. దేశ రక్షణకు సంబంధించిన ఆర్మీ భూముల ఆక్రమణ సాధారణ విషయం కాదని, ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని పేర్కొంటూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులి బాలరాం, మనీష్ నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలకు తరలిందిబిక్యాంపెయిన్ సిద్ధం కండి

**7న ఎంఆర్పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం.**

**విద్య, ఉద్యోగాల్లో వర్గీకరణ పలాలు అందుకునే విధంగా వారిలో నైపుణ్యం పెంచుదాం.**

**సంగారెడ్డి ప్రతినిధి తెలుగు జ్యోతి న్యూస్ మే 18.** పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో పోరాటాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గకరణ పలాలు మన జాతిలోని భవిష్యత్తు తరాలను అందుకునే విధంగా విద్యా ఉద్యోగ రంగాల్లో నైపుణ్యం పెంచుకునేలా చైతన్యం చేయాలని అందుకు నిరక్షరాసులైన జాతి ప్రజలకు విద్యా ప్రాముఖ్యతను వివరించి బాగా చదివించేలా ఎంఆర్పిఎస్ చేనులు కృషి చేయాలని, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి విఎస్ రాజు మాదిగ పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ఎం ఆర్ పి ఎస్ నూతన కమిటీల నిర్మాణం చేపడతాం అని తెలియజేశారు. ఎం ఆర్ పి ఎస్ మరియు అనుబంధ సంఘాల సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం మంజీరా హోటల్ నందు ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ల బుచ్చంద్ర మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి ఎస్ రాజు మాదిగ మాట్లాడుతూ మాదిగ సమాజం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న నేటికీ మెజార్టీ సమాజం నిరక్షరాస్యులు గానే ఉన్నారని,చదువుల పట్ల అవగాహన లేకపోవడం వలన మన జాతిలో మొదటి తరం విద్యావంతులు కాకపోవడం వలన మన సమాజం పూర్తిగా వెనుకబడి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ జాతికి చెందిన విద్యార్థులు చిన్న చిన్న ఇబ్బందులు, ఆర్థిక సమస్యల వలన మధ్యలోనే చదువులు ఆపేస్తున్నారని, చెడు దుర అలవాట్ల బారిన పడి తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేసుకున్నారని గుర్తు చేశారు. చదివే మన జాతులకు విముక్తి వైపుకు నడుపు తుందని హక్కులు అభివృద్ధి అన్ని అంశాలపై అవగాహన పెంచి ఉన్న తంగా తీర్చిది ద్దుతుందని అందుకు మాదిగ విద్యార్థులు యువకులు, విద్యనే ఆయుధంగా చేసుకొని ఉన్నతంగా చదవాలని కోరారు. మైసగల్లా బుచ్చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సామాజికంగా విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న మాదిగలను మేల్కొలిపి, గో టు విలేజ్ ప్రోగ్రాం పేరుతో 40 రోజులపాటు విద్యా ప్రాముఖ్యత మాసాలుగా భావించి ఎమ్మార్పీఎస్ శ్రేణులు గ్రామాలకు తరలి క్యాంపెయిన్ కు సిద్ధం కావాలని, మన జాతిలో ఉన్న నిరక్ష రాసులైన తల్లిదండ్రులను, విద్యార్థులను సమావేశపరిచి చైతన్యం చేయడమే ప్రధాన కర్తవ్యం గా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. జులై 7న ఎంఆర్పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, అందుకోసం ఎమ్మార్పీఎస్ ను సంస్థాగతంగా బలోపేతం చేస్తూ గ్రామస్థాయిలో నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్మాణపరంగా శక్తివంతం కావాలని కోరారు.ఎం ఆర్ పి ఎస్, మన ఆత్మగౌరవానికి మన జాతికి భవిష్యత్తు తరాల భవితకు చిన్నమని అందుకు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గద్య నిర్మించి జాతి ఆత్మగౌరవ పతాకాన్ని ఎగరవేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన ఉద్యమ కార్యచరణను పూర్తిస్థాయిలో అమలు చేయాలని అందుకు జాతిని అన్ని విధాలుగా చైతన్యం చేస్తూ 40 రోజులపాటు గ్రామాలకు తరలి జాతిని సంస్కరించాలని నూతన విద్యార్థి యువ తరాన్ని చైతన్య వంతమైన నైపుణ్యత కలిగిన సమాజంగా నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, పెద్ద గీత మాదిగ ఎమ్ ఎమ్ ఎస్ రాష్ట్ర నాయకు రాలు, పి వెంకటేష్ మాదిగ ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు, వి ప్రమోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నటరాజ్ మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి బండరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, మోహన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, కందుకూరు యేసయ్య మాదిగ అమీన్పూర్ మండలం, ఎర్రోళ్ల రమేష్ మాదిగ చవటకూర్ మండలం అధ్యక్షుడు, పెంటయ్య కందిమండలి ఇంచార్జ్, బి రవి కుమార్ మాదిగ బిహెచ్ఇఎల్ ఇంచార్జ్, జాన్ సోషల్ మీడియా ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.ఖ



## అన్నప్రసాద శాలను తనిఖీ చేసిన దేవాలయ మేనేజర్ ఈశ్వర చారి

**బ్రహ్మంగారిమఠం :** కలియుగ కాలజ్ఞాని శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మటములో జరుగుతున్న నిత్య అన్నదాన ప్రసాద శరణు సోమవారం దేవాలయ మేనేజర్ ఎన్ ఈశ్వర చారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తాదులను ఆయన భోజనాలు ఎలా ఉన్నాయో, అందులో వడ్డించే కూరలు ఏ విధంగా ఉన్నాయి అని భక్తాదులను అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మంగారిమఠం దేవస్థానం పరిధిలో ప్రతిరోజు ఎంతమందికి అయితే భోజనం పెట్టాలని ఉంటుందో అంతకంటే ఎక్కువ మందికే ప్రతిరోజు భోజన ప్రసాదాలను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా భక్తాదులకు రుచికరంగా ఉండే విధంగా అన్ని రకాల వంటలు బాగా ఉండేలా చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మం గారి మఠానికి వచ్చే భక్తాదులు ఎవరైనా మనస్ఫూర్తిగా భోజనం చేయాలని మేనేజర్ ఈశ్వర చారి భక్తులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా భక్తాదులు ఎవరైనా స్వామివారి అన్న ప్రసాదానికి విరాళాలు ఇవ్వాలనుకుంటే దేవాలయ కార్యాలయంలో అచ్చు రసీదు పొంది మీరు కోరిన తేదీలలో భోజనాలను పంపిణీ చేసేలాగా నమోదు చేసుకుని డబ్బులు చెల్లించాలని, అదేవిధంగా మటన్ పేరు చెప్పుకొని అనేక రకాల వ్యక్తులు అన్నదాన ప్రసాదానికని చెప్పుకుంటూ మీ దగ్గర డబ్బులు వసూలు చేసుకుంటూ ఉంటారని అటువంటి వారిని నమ్మకుండా మీరు అన్నప్రసాదానికి ఇచ్చే డబ్బులకు తగిన రసీదులను పొందినప్పుడే ఆ నిధులు మఠం అన్నదాన ప్రసాదశాలకు చెందుతాయని అప్పుడే మీరు కోరిన తేదీలలో అన్న ప్రసాదం మీ పేరు మీద భక్తాదులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా అనేకమంది అన్న ప్రసాదం స్వీకరిస్తున్న సమయంలో మేనేజర్ ఈశ్వర చారి పలువురిని అడిగి భోజనాలు కూరలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకోగా భక్తాదులు బాగా ఉన్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. భక్తాదులు ఏవైనా అన్న ప్రసాదాశాలలో సమస్యలు ఉన్నట్లయితే చాలా దృష్టికి తీసుకురావాలని తక్షణమే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆధ్వర్యంలో మెరుగైన అన్నప్రసాద్ అన్న ప్రసాదంతో పాటు వివిధ రకాలైన రుచికరమైన కూరలతో భక్తాదులకు అన్నప్రసాదాన్ని మంచిగా అందించాలన్నదే మా లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బ్రహ్మంగారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి దీర్ఘకాలిక కలను సాకారం చేసిన వైయస్ జగన్.

**కడప :** ఆంధ్రప్రదేశ్ లో అతి పెద్ద సంస్థ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి వైఎస్ జగన్ సర్కార్ ఆర్టిసి ఉద్యోగుల, కార్మికులను ప్రగతి బాట పట్టించి అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి వారిని ఆదుకుందని, ఇది ఆర్టీసీ చరిత్రలో స్వర్ణ యుగమని ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి కొనియాడారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో సోమవారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పనప్పటికీ ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 2020 జనవరి 1న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే కాక, ప్రతి నెల జీతాల కోసం జగన్ సర్కార్ రూ. 360 కోట్లు కేటాయించి వారిని ఆదుకుందని, ఆర్టీసీకి ఉన్న రూ. 8000 కోట్ల అప్పుల్లో రూ. 5000 కోట్లు చెల్లించి, 1500 బస్సులను రీ మోడలింగ్ చేసి ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల దీర్ఘకాలిక కలను సాకారం చేసిన మహోన్నత వ్యక్తి జగన్ అని, చంద్రబాబు సర్కార్ వచ్చి రెండేళ్లయినా ఇంకా వైఎస్ జగన్ పాలనను గుర్తుకు తెచ్చుకుంటున్నారని ఆయన విశదీకరించారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేస్తున్నామని ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ ద్వారా చంద్రబాబు సర్కార్ చెప్పించి ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల జీవితాలతో ఆడుకుంటూ ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టిందని ఇది ఆర్టీసీ చరిత్రలో బ్లాక్ డే అని ఆయన ధ్వజమెత్తారు. ఫ్రీ బస్సు వలననే ఆర్టీసీ సంక నాకి పోయిందని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ అంటున్నారని... సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచలేక రాష్ట్రం దివాలా తీసిందని అంటూ రాష్ట్రాన్ని అమ్మేస్తారేమోనని ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు.ఆర్టీసీ బస్ స్టేషన్లు డిపోల రూపంలో ఉన్న, ఆర్టీసీకి వెన్నుముక్కగా ఉన్న భూములను కడప, కర్నూల్ తో పాటు మరో పది డిపోలను ప్రైవేటు సంస్థలకు 2026 ఫిబ్రవరిలో కట్టబెట్టిందని వాటి విలువ రూ. 6000 కోట్లని ఆయన వివరించారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసేందుకు దానిని ప్రవేటు, కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసేందుకు పగడ్బందీ వ్యూహంతో కుట్రలు చేస్తోందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసేందుకు ఈ-బస్సులను ఆర్టీసీ నిర్వహించాలన్న డిమాండ్లు కాదని ప్రవేట్ సంస్థల ద్వారానే ప్రవేశపెడతామని, కొత్త డీజిల్ బస్సులను సైతం కొనకుండా ప్రభుత్వమే ఆపిందని, గత ఆరు నెలలుగా కాలం చెల్లిన 264 బస్సులను సర్వీసుల నుండి తొలగించిందని, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 8000 పోస్టులను ప్రభుత్వపరంగా భర్తీ చేయడం లేదని, ఇలాంటి నీచ ఎత్తుగడలతో చంద్రబాబు సర్కార్ ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసేందుకు ఎత్తులు వేస్తూ కుట్రలు పన్నుతోందన్నారు. అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థను కూటమి ప్రభుత్వం దొంగ దెబ్బ తీస్తోందన్నారు. ఆర్టీసీ ప్రైవేటీకరణను వైయస్ జగన్ నాయకత్వంలోని వైఎస్ఆర్సిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు, కార్మికులకు జగనన్న అండగా ఉంటారని ఆయన భరోసా కల్పించారు. ఇప్పటికైనా ఆర్టీసీ ప్రైవేటీకరణను విరమించుకోకపోతే చంద్రబాబు సర్కార్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నేతలు వైయస్సార్ సిపి, బీసీ విభాగం జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, గోటూరు ఎంపీటీసీ సోమల రామకృష్ణారెడ్డి, ఆర్ట్స్ కాలేజీ మాజీ చైర్మన్, వైయస్సార్ సిపి మండల నేత మద్దిక నాగేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన?

**కొత్తపేట ఆర్డిఓ కార్యాలయం వద్ద ప్రజా ఆందోళన**

**ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు కర్నూలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమాలలో భాగంగా కర్నూలు జిల్లా కేంద్రం, కర్నూలు నగరంలోని కొత్తపేట ఆర్డిఓ కార్యాలయం వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయి ప్రజా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక , రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి యస్.వి. విజయ మనోహరి నేతృత్వం వహించారు. ఇంధన ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారం, జీవన వ్యయ సంక్షోభం, రవాణా రంగం మరియు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం వంటి అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ ఆందోళన చేపట్టారు.బినిరసన సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆర్డిఓ కార్యాలయం వద్ద చేరి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీవ్ర నినాదాలు చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు వల్ల ప్రతి కుటుంబంపై పడుతున్న భారాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా వినూత్న నిరసన చేపట్టారు. ముఖ్యంగా మోటార్ సైకిళ్లకు తాళ్లు కట్టి వాటిని చేతులతో లాగుతూ ఆందోళన నిర్వహించడం ద్వారా పెరిగిన ఇంధన ధరల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితిని ప్రతీకాత్మకంగా ప్రదర్శించారు. అనంతరం ఆర్డిఓ గారికి వినతిపత్రాన్ని అందజేసి ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ కూటమి టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి పాలన సాగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# రఘునాథ్ యాదవ్‌కు ఘన సన్మానం..

## కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్

## సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్ ఆధ్వర్యంలో








**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మే 18:** సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మారబోయిన రఘునాథ్ యాదవ్‌కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్యంగా పాల్గొన్నారు. యాదవ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రఘునాథ్ యాదవ్‌తో పాటు, శిరీష రియల్ ఎస్టేట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మారబోయిన రాజు యాదవ్‌ను యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన యాదవ సంఘం సభ్యులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన యాదవుల అభివృద్ధి కోసం రఘునాథ్ యాదవ్ ప్రత్యేక కృషి చేయాలని కోరారు. యాదవులను విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయ రంగాల్లో మరింత చైతన్యవంతం చేసే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. అలాగే మారబోయిన రాజు యాదవ్ సేవలను కొనియాడుతూ ఆయనను కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల సంఘాల రాష్ట్ర సలహాదారులు పట్లూరి కృష్ణమోహన్, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరపురము హరికృష్ణ చారి, పి. గణేష్ యాదవ్, లకుడారం మల్లేష్ యాదవ్, రాగం దేవేందర్ యాదవ్, కుమార్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, భాషా యాదవ్, ఉమామహేష్ యాదవ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# డీజిల్ పెట్రోల్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారం





### పెట్రో బాదుడుపై పోరుబాట....

### ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** ఆమదాలవలస నియోజకవర్గం ఇంచార్జ్ చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ర్యాలీగావైయస్సార్సీపి కార్యాలయం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు వెళ్లి తాసిల్దార్ ఆఫీస్ కి వినతి పత్రం అందజేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు తండ్రి కొడుకుల అలాగే పవన్ కళ్యాణ్ వీళ్ళు అందరూ సభల్లో తిరిగి పెట్రోల్,డీజిల్ ధరలు బాదుడే బాదుడుఅని లేనిపోని అబండాలు వేసి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తాం అని మేనిఫెస్టోలో పెట్టి ఈరోజు అధికారంలోకి వచ్చిన తర్వాత లేనిపోని కుంటి సాకులు చెపుతూ దేశంలోని అత్యధిక పెట్రోల్, డీజిల్ ధరలను కలిగినటువంటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీసుకెళ్లి నిలబెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నటువంటి ఏ రాష్ట్రం కూడా ఇంత ధరలు లేవని చూపించగలము. ప్రతి రాష్ట్రంలో మనం ఇప్పుడు చూసుకుంటే మనది అత్యధిక ధరలు ఉన్న రాష్ట్రం మన రాష్ట్రం కారణం 31 శాతం వ్యాటేసిన మన రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ మీద ఇది కాకుండా ఇంకా ఫోర్ పర్సంటేజ్ వాటేసింది అని అన్నారు.ఇప్పటికే అధిక ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించకపోగా మరింతగా పెంచి సామాన్య ప్రజలపై ప్రభుత్వం భారం మోపుతోంది. ఈ ప్రభావం రైతాంగం, రవాణా రంగం, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రంగా పడుతోంది. నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవన వ్యయం మరింతగా భారమవుతోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ టీడీపీ అధికారంలోకి రాగానే పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ.. అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ప్రస్తుతం దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

